**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ ప్రసారార్థం:

తేది : 05.12.2015
విజయవాడ

## ముఖ్యమంత్రి పర్యటన పేరుతో ముందస్తు అరెస్టులకు సిపిఐ(యం) ఖండన

రాష్ట్ర ముఖ్యమంత్రి ఈరోజు సాయంత్రం అమరావతి పర్యటనకు వస్తారని సిపిఐ(యం) అమరావతి మండల కార్యదర్శి బి.సూరిబాబును ఉదయం 6:00 గంటలకు ఇంటివద్ద పోలీసులు అరెస్టు చేశారు. పోలీసుల ఈ చర్యను సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నది. తక్షణం విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నది.

ఈ నెల 2వ తేదీ దెందులూరులో ముఖ్యమంత్రి గారి పర్యటన ఉందని చెప్పి భీమడోలు మండల సిపిఐ(యం) కార్యదర్శి కె.లింగరాజును ముందుగానే అరెస్టు చేశారు. ముఖ్యమంత్రి, మంత్రుల పర్యటన పేరుతో సిపిఐ(యం) , సిఐటియు నాయకులను ముందుగానేఅరెస్టు చేయడం రాష్ట్రంలో ఒక అలవాటుగా మారింది. ఈ చర్య రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను ఉల్లంఘించడమే. ఏకారణమూ లేకుండా ముందుగానే సిపిఐ(యం) నాయకులను అరెస్టులు చేయడం నియంతృత్వ పోకడలకు నిదర్శనం.

ప్రభుత్వ నిర్భంధ చర్యలను లౌకిక ప్రజాస్వామ్యవాదులు, సంస్థలు, రాజకీయపార్టీలు ఖండించాలని సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ విజ్ఞప్తి చేస్తున్నది.

(పెనుమల్లి మధు)
రాష్ట్ర కార్యదర్శి